క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నకిరేకల్: రోడ్డు విస్తరణలో భాగంగా నకిరేకల్ పట్టణంలోని వివిధ కాలనీల్లో ఆదివారం ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ ఏఈ శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు పట్టణంలోని వీటీ కాలనీ, కాటమయ్య బజారు, రహమత్ నగర్, చీమలగడ్డ, మూసీ రోడ్డు, ఆఫీసర్స్ కాలనీ, శివాజీనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపారు.

నేడు అవగాహన సదస్సు

మునుగోడు: మండలంలోని కిష్టాపురం గ్రామంలో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించేందుకుగాను ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ భీమనపల్లి సైదులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సదస్సుకు కిష్టాపురం గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు హాజరుకావాలని కోరారు.

నేడు ప్రజా సంఘాల సమావేశం

చండూరు: మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఆదివారం ఉదయం 11గంటలకు ప్రజాసంఘాల సమావేశం ఏర్పాటు చేసినట్లు సీపీఎం మండల సహాయ కార్యదర్శి ధనం జయ్యగౌడ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ హాజరుకానున్నట్లు తెలిపారు.

సీపీఎంలో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల

శాలిగౌరారం: మండలంలోని బండమీదిగూడెం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 15 కుటుంబాలు శనివారం సీపీఎంలో చేరారు. వారికి మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గుండాల సత్యనారాయణ, అన్నెబోయిన కిరణ్, బుర్రె సత్తయ్య, సైదులు, లింగమ్మ, మెట్టు శోభ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, మక్క బుచ్చిరాములు, ఎర్ర రమేశ్, సిరుపంగి అంజి, డెంకల లింగయ్య, కల్లూరి లింగయ్య, బట్ట లింగప్రసాద్, అవనిజ, బల్లెం వెంకటయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చిట్యాల: మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన లోడే ఆండాలు శుక్రవారం మృతి చెందింది. శనివారం అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకురాలు అంతటి పారిజాత నర్సింహ ఆండాలు మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కాటం సత్తయ్య, గోలి గణేష్, కర్నాటి అంజిరెడ్డి, అంశల సత్యనారాయణ, కూరకుల సురేష్, గోలి మహేష్, చెరుకు నాగరాజు పాల్గొన్నారు.

'నగదు రహిత వైద్యం' జీఓ విడుదల చేయాలి



రిటైర్డ్ ఉద్యోగులను సన్మానిస్తున్న పెన్షనర్ల సంఘం సభ్యులు

నల్లగొండ: ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అందించేలా ప్రభుత్వం జీఓ విడుదల చేయాలని పెన్షనర్ల సంఘం జిల్లా నాయకులు మోహన్‌రావు, జెల్ల శ్రీశైలం అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న రెండు డీఏలు విడుదల చేయాలని కోరారు. అనంతరం రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గజవెల్లి సత్యం, యాదవాసుదేవ్, జెల్ల పుల్లయ్య, శేషారెడ్డి, సుధాకర్, మోహన్ రావు, ఎండీ హుస్సేన్, కేశవచారి తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

కొండమల్లేపల్లి: సీఎం కేసీఆర్ హామీల అమలులో విఫలమయ్యారని పేర్కొంటూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు శనివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో 'బై బై కేసీఆర్' నినాదాన్ని వైరల్ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎండీ ఖదీర్ మాట్లాడుతూ.. కేజీ టూ పీజీ ఉచిత విద్య, దళితులకు మూడు ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.

హైవేపై నిలువ నీడలేక అవస్థలు

- బస్సుల కోసం ఎండలో వేచి చూస్తున్న ప్రయాణికులు
- అవసరమైన చోట బస్ షెల్టర్లు నిర్మించాలని కోరుతున్న ప్రజలు



కట్టంగూర్‌లో జాతీయ రహదారిపై బస్సుల కోసం ఎండలో ఎదురుచూస్తున్న ప్రయాణికులు

కట్టంగూర్: మండల పరిధిలో హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారికి ఇరువైపులా అవసరమైన చోట జీఎంఆర్ సంస్థ బస్ షెల్టర్లు నిర్మించకపోవటంతో ప్రయాణికులకు తిప్పలు తప్పటం లేదు. అయిటిపాముల, ముత్యాలమ్మగూడెం, పామనగుండ్ల గ్రామాల్లో హైవేపై బస్‌షెల్టర్‌లు లేక ప్రయాణికులు ఎండకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కట్టంగూర్ మండల కేంద్రంలో అండర్‌పాస్ సమీపంలో బస్ షెల్టర్లు నిర్మించినా ఉపయోగం లేకుండా పోయింది. మసీదు సమీపంలో ఉన్న బస్ షెల్టర్ తోపుడు బండ్లకు ఆవాసంగా మారింది. ఆయా గ్రామాల్లో సర్వీసు రోడ్డు వెంబడి నిర్మించిన బస్ షెల్టర్లు పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే వారికి మాత్రమే ఉపయోగపడుతున్నాయి. ఎక్స్‌ప్రెస్, లగ్జరీ బస్సుల్లో ప్రయాణించేవారు హైవేపై ఎండలో నిలబడి బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలోని 22 గ్రామపంచాయతీలకు చెందిన ప్రజలతో పాటు శాలిగౌరారం మండలంలోని కొన్ని గ్రామాల ప్రజలు నిత్యం వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. అంతేకాకుండా హైదరాబాద్, విజయవాడ, నల్లగొండ పట్టణాలకు వెళ్లేందుకు మండల కేంద్రమైన కట్టంగూర్‌కు వస్తుంటారు. జాతీయ రహదారి గుండా వెళ్లే ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆయా గ్రామాల్లోని సర్వీసు రోడ్డు గుండా వెళ్లకపోవడంతో ప్రయాణికులు నిత్యం హైవేపై బస్సుల కోసం ఎండలో నిలబడాల్సి వస్తోంది. అంతేకాకుండా సర్వీసు రోడ్ల వెంట ఏర్పాటు చేసిన బస్ షెల్టర్ల వద్ద సైతం మూత్రశాలలు లేక మహిళా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా నేషనల్ హైవే అథారిటీ అధికారులు స్పందించి హైవేపై ప్రయాణికులకు అవసరమైన చోట బస్ షెల్టర్లు, మూత్రశాలలు నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

బస్‌షెల్టర్లు నిర్మించాలి



హైవేపై ప్రయాణికులకు అనువైన చోట జీఎంఆర్ సంస్థ అధికారులు బస్ షెల్టర్లు నిర్మించాలి. అంతేకాకుండా ఈదులూరు మూలమలుపు వద్ద మూత్రశాలలు ఏర్పాటు చేసి నీటి సౌకర్యం కల్పించాలి. బస్ షెల్టర్లు, మూత్రశాలలు లేక మహిళలు, ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. – సిరిశాల శంకర్, కట్టంగూర్

బండి సంజయ్ వ్యాఖ్యలపై నిరసన



నకిరేకల్: బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి తదితరులు



బండి సంజయ్‌పై నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నకిరేకల్: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ నకిరేకల్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో శనివారం రాస్తారోకో చేపట్టారు. బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం బండి సంజయ్‌పై స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ రాఘవరావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ.. కేంద్రం తెలంగాణ ప్రభుత్వంపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణి, పార్టీ పట్టణ అధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి, కౌన్సిలర్లు చెవుగోని అఖిల, రాములమ్మ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో 'బండి' దిష్టిబొమ్మ దహనం..

నల్లగొండ టూటౌన్: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ దిష్టిబొమ్మను శనివారం బీఆర్ఎస్ నాయకులు నల్లగొండ పట్టణంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు మాలె శరణ్యారెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బండి సంజయ్ వెంటనే ఎమ్మెల్సీ కవితకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. మోదీ ప్రభుత్వం సీఎం కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకొని ఎమ్మెల్సీ కవితపై అక్రమ కేసులు బనాయించిందని ఆరోపించారు. మహిళలపై ఇష్టానుసారం వ్యాఖ్యలు చేస్తే బీజేపీ నాయకులు ప్రజల్లో కూడా తిరగలేరని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సింగం లక్ష్మి, దుబ్బ రూప, ధనలక్ష్మి, ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు..

నార్కట్‌పల్లి: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలని శనివారం నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఒక ఎంపీగా ఉండి ఎమ్మెల్సీ హోదాలో ఉన్న తెలంగాణ ఆడపడుచుపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో తొండల్వాయి గ్రామ సర్పంచ్ బింగి కొండయ్య, నార్కట్‌పల్లి మాజీ సర్పంచ్ అచ్చాలు, నర్సింహ, వెంకన్న, పశుపతి, శివరాం, కృష్ణారెడ్డి, పృథ్వీ, శంకర్, మురళి, మహేష్, నాగరాజు తదితరులున్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి



చిట్యాల: డ్రెయినేజీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



పూజలు నిర్వహిస్తున్న జెడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల: మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధికారులకు ఆదేశించారు. శనివారం ఉదయం మార్నింగ్ వాక్‌లో భాగంగా ఎమ్మెల్యే చిట్యాల పట్టణంలోని నాలుగో వార్డులో నిర్మిస్తున్న డ్రెయినేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు నిధులు చేయించినట్లు పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే పలువురితో మాట్లాడి వార్డులోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి క్రిష్ణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ..

చిట్యాల: అనారోగ్యంతో బాధపడుతున్న మండల పరిధిలోని వెలిమినేడు గ్రామ మాజీ సర్పంచ్ అర్రూరి వీరయ్యను శనివారం ఇంటికి వెళ్లి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన లోడే ఆండాలు శుక్రవారం మృతిచెందగా, ఎమ్మెల్యే ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వెలిమినేడు గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్రూరి శ్రీశైలం, నాయకులు మంకాళి మచ్చేందర్, చింతకింది వెంకటేష్, దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఉంగరాల వెంకటేశ్వర్లు, బైకాని నాగరాజు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

నార్కట్‌పల్లి: మండలంలోని అక్కెనపల్లిలో గల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామివారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణోత్సవంలో జెడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వీరిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. భక్తులు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

శాలిగౌరారం: మండలంలోని మాధారంకలాన్ గ్రామానికి చెందిన మట్టిపల్లి శంకర్ ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతిచెందాడు. మృతుడి కుటుంబానికి గ్రామానికి చెందిన ట్రాక్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం రూ.50వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు చింతల శంకర్, ఉపాధ్యక్షుడు ఎల్లంల శంకర్, కార్యదర్శి మెండె నాగరాజు, సభ్యులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న ట్రాక్టర్స్ యూనియన్ సభ్యులు

ఆకట్టుకున్న సైన్స్ ఫేర్

నకిరేకల్: పట్టణంలోని ఏవీఎం టెక్నో స్కూల్‌లో శనివారం నిర్వహించిన సైన్స్ ఫేర్ ఆకట్టుకుంది. ఈ సైన్స్ ఫేర్‌లో దాదాపు 700 మంది విద్యార్థులు పాల్గొని వివిధ ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కందాల స్వప్నారెడ్డి, అడ్మినిస్ట్రేటర్ కందాల శ్రీకాంత్‌రెడ్డి, ఇన్‌చార్జి జితేందర్‌రెడ్డి, పీఈటీ నిమ్మల శంకర్ పాల్గొన్నారు.



ఎగ్జిబిట్లను తిలకిస్తున్న ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి

ఆడబిడ్డలకు అండగా కల్యాణలక్ష్మి పథకం

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



గౌతమ్ స్కూల్ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల, మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి

నల్లగొండ టూటౌన్: ఆడబిడ్డల పెళ్లిళ్లు చేసే తల్లిదండ్రులకు అండగా ఉండేందుకే సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు తీసుకొచ్చారని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండలో పట్టణంలోని వీటీ కాలనీలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నల్లగొండ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 125 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. శారు. దేశంలో ఏ రాష్ట్రంలోని లేని సంక్షేమ పథకాలు తెలంగాణ మాత్రమే అమలవుతున్నాయని అన్నారు.

లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ..

ప్రభుత్వ స్థలాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న పేదలకు జీఓ నంబర్లు 58, 59 ప్రకారం ఉచితంగా ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం శుభపరిణామని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నల్లగొండ పట్టణంలోని 156 మంది లబ్ధిదారులకు, తిప్పర్తి మండలం కేశరాజుపల్లి గ్రామానికి చెందిన 31 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలను ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడారు. పేదలకు సొంతిల్లు ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రానున్న రోజుల్లో ఖాళీ స్థలం ఉన్న పేదలకు ఇళ్లు కట్టుకునేందుకు ప్రభుత్వమే రూ.3లక్షల చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, తహసీల్దార్ నాగార్జునరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, పంకజ్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, కౌన్సిలర్లు ఖయ్యూం బేగ్, అభిమన్యు శ్రీనివాస్, దేప వెంకట్‌రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలి

రామగిరి(నల్లగొండ): విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని మర్రిగూడలో గల గౌతమ్ హైస్కూల్ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కౌన్సిలర్ అశ్విని భాస్కర్, టీఆర్ఎస్ నాయకులు పంకజ్‌యాదవ్, పాఠశాల చైర్మన్ రమేష్‌రెడ్డి, కరస్పాండెంట్ శిరీష, డాక్టర్ సింధూర, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు తీగల జాన్‌శాస్త్రి, పర్యావరణ ప్రేమికుడు సురేష్ గుప్తా, ఫిరోజ్, అమరావతి, వీరయ్య, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నార్కట్‌పల్లి: స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న న్యూ బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులు

నార్కట్‌పల్లి: మండల పరిధిలోని అమ్మనబోలులో గల న్యూ బ్రిలియంట్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా, వివిధ శాఖల అధికారులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బద్దం వరలక్ష్మి, ఎంపీటీసీ కొంపెల్లి సైదులు, పాఠశాల ప్రిన్సిపాల్ కమ్మంపాటి అంజయ్య, పాఠశాల చైర్మన్ కొమిరెశెట్టి పాండు, డైరెక్టర్ పెండ్యాల నరసింహ, కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నల్లగొండ పట్టణంలోని ఆదిత్య స్కూల్‌లో..

నల్లగొండ: పట్టణంలోని ఆదిత్య హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిరణ్మయి, పాఠశాల డైరెక్టర్ నాగమణి, ఉపాధ్యాయులు మమత, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



నల్లగొండ: ఆదిత్య హైస్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

సుదర్శన క్రియతో ఆత్మవిశ్వాసం



మాట్లాడుతున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురూజీ డాక్టర్ శ్రీనివాస్



సుదర్శన క్రియ శిక్షణా తరగతులకు హాజరైన పట్టణవాసులు

నల్లగొండ టుటౌన్: ఉరుకుల పరుగుల ప్రస్తుత సమాజంలో సుదర్శన క్రియతో ప్రతి మనిషిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురూజీ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. నల్లగొండ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం ప్రారంభమైన సుదర్శన క్రియ శిక్షణా తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మానసిక ఒత్తిడి ఉన్న ప్రతిఒక్కరూ సుదర్శన క్రియ, యోగాసనాలు చేసినట్లయితే ఎలాంటి మానసిక, అనారోగ్య సమస్యలు దరిచేరవని అన్నారు. సుదర్శన క్రియ అనేది మన మనసును, భావోద్వేగాలను నియంత్రించగల ఒక ప్రక్రియ అని అన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లో సుదర్శన ప్రక్రియ అతి ముఖ్యమైన అంశం అని, ప్రపంచవ్యాప్తంగా ఎన్నో కోట్ల ప్రజలు సుదర్శన క్రియ ద్వారా ప్రయోజనాలు పొంది ఆనందకరమైన జీవనం సాగిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

దేవరకొండ: ఈనెల 15నుంచి ప్రారంభంకానున్న ఇంటర్ పరీక్షలను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ కోరారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు ఆయా పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. హాల్‌టికెట్ల పేరుతో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసే ప్రైవేట్ విద్యా సంస్థలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరీక్షల నేపథ్యంలో అవకతవకలు జరుగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను ఆయన కోరారు. సమావేశంలో రాము, అనిల్, రాహుల్ పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతాల్లోనూ అమలు చేయాలి



మాట్లాడుతున్న సైదానాయక్

మిర్యాలగూడ టౌన్: 'బెస్ట్ అవెలబుల్ స్కూల్' స్కీమ్‌ను గిరిజన ప్రాంతాల్లో అమలు చేయకపోవడం సరికాదని, వెంటనే డీటీడీవో నోటిఫికేషన్ వేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లావూరి సైదానాయక్ కోరారు. శనివారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. మిర్యాలగూడ పరిసరాల్లో అధికంగా గిరిజనులు ఎక్కువగా ఉన్నందున ఈ ప్రాంతంలో బెస్ట్ అవెలబుల్ స్కూల్‌ను ఏర్పాటు చేసి మెరుగైన విద్యను అందించాలన్నారు. ఈ సమావేశంలో ధీరావత్ ఠాగూర్ నాయక్, బన్సీలాల్‌నాయక్, గణేష్‌నాయక్, దేవేందర్‌నాయక్ పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన అవసరం

మిర్యాలగూడ: ఎవరైనా గుండెపోటుకు గురైనప్పుడు అత్యవసరంగా సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిస్క్‌స్టేషన్)ను చేసినట్లయితే ఆ వ్యక్తి బతికే అవకాశం ఉంటుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం వద్ద శివాని స్కూల్ విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి ఎమ్మెల్యే గుండెపోటుపై అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం కుందూరు శ్యాంసుందర్‌రెడ్డి, కుందూరు నాగలక్ష్మి, కౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్, కందగట్ల అశోక్, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఎండీ షోయబ్, ఎలుగుబెల్లి నాగరాజు, షేక్ ఫయాజ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి, విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

కనగల్: మండలంలోని జి. యడవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మదనాపురంలో శనివారం బొడ్రాయి, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నల్లగొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ పిల్లి రామరాజు కూడా పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరీంపాష, వైస్ ఎంపీపీ రాంగిరి శ్రీధర్‌రావు, సర్పంచ్ పులకరం యాదమ్మమారయ్య, విగ్రహ దాతలు కోయ సత్యనారాయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, అన్నదాతలు సత్యనారాయణరెడ్డి, ఎన్న సత్తిరెడ్డి, లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి, కానుగు భూపతి, చింతల వెంకన్న, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ముత్యాలమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తదితరులు

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మండలంలోని బోయగూడెం గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న గంగమ్మతల్లి, పెద్దమ్మతల్లి, ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్సీ కోటిరెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పండుగలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపడుతాయన్నారు. పార్టీలకు అతీతంగా నూతనంగా గుడి నిర్మాణాన్ని చేపట్టడం సంతోషకరమన్నారు. పార్టీలకు అతీతంగా పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంజిత్ యాదవ్, స్థానిక సర్పంచ్ సునీత కృష్ణారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పుట్లూరి రాజశేఖర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బుర్రి రాంరెడ్డి, పెద్దగొల్ల మెండె సైదయ్య, గ్రామస్తులు కాంసాని చంద్రశేఖర్, కూన్‌రెడ్డి లింగారెడ్డి, సాయిరెడ్డి, పొదిల మల్లయ్య, చల్ల మురళి, శ్రీను, శివశంకర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

పెద్దవూర: మండలంలోని వెల్మగూడెంలో పలు దేవతామూర్తుల విగ్రహాలు, ధ్వజ స్తంభం ప్రతిష్ఠాపన ఉత్సవాలు రెండు రోజులుగా కొనసాగుతున్నాయి. మొదటి రోజైన శుక్రవారం రాత్రి విగ్రహాలను గ్రామస్తులు ఊరేగింపుగా డప్పు వాయిద్యాలతో దేవాయానికి తీసుకెళ్లారు. రెండో రోజు విఘ్నేశ్వర పూజ, స్వస్తి వాచనం, అఖండ దీపారాధన, రక్షాబంధనం, దీక్షాధారణం, యాగశాల ప్రవేశం, మాతృక వాస్తుయోగిని, క్షేత్రపాలక నవగ్రహాల సర్వతోభద్ర మండపారాధన, బ్రహ్మ కలశస్థాపనం, అగ్రిప్రతిష్ఠాపన వంటి కార్యక్రమాలు వేదపండితుల మంత్రోచ్చారణలతో నిర్వహించారు. సాయంత్రం అంకురార్పణ ప్రతిష్ఠ విగ్రహాలకు జలాధివాసం, అవాహిత దేవతా హోమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బిల్డర్స్ అండ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దాచిరెడ్డి వెంకటనర్సింహారెడ్డి(డీవీఎన్‌రెడ్డి), సర్పంచ్ రావుల శ్రీను, గ్రామస్తులు దాచిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, హాలియా ఏఎంసీ వైస్ చైర్మన్ ఆడెపు రామలింగయ్య, ఉపసర్పంచ్ బాణాల శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.